పిల్లల్లో పోషణ స్థితిని పెంచేందుకు కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

మాడ్గులపల్లి, జూన్ 22 : పిల్లల్లో పోషణ స్థితిని పెంచేందుకు అంగన్‌వాడీలు కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్లు నాగమణి, రజిని అన్నారు. మండలంలోని ఆగామోత్కూర్ అంగన్‌వాడి కేంద్రంలో శనివారం 0-5 ఏండ్ల లోపు ఉన్న పిల్లలను బరువు, ఎత్తులను పరిశీలించి మాట్లాడారు. ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ఇవ్వాలని, బలహీనంగా ఉన్న పిల్లలకు పాలు, గుడ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటి పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. కార్యక్రమంలో వాణి, సంధ్య, విజయ, రమణి, సునీత, ఫరీదా, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చందంపేట : అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు అడిషనల్ డీడబ్ల్యూఓ వేణుగోపాల్ తెలిపారు. మండలంలోని పోలేపల్లి గ్రామ రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేండ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా ఇంగ్లిష్ మీడియంలో బోధనతో పాటు యూనిఫామ్ అందిస్తున్నట్లు చెప్పారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు అనురాధ, లావణ్య, మాస్టర్ ట్రైనర్స్ సతీశ్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పాలెంలో బొడ్రాయి వేడుకలు


నకిరేకల్ : పాలెం హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, న్యాయవాది గోవిందరాజు

నకిరేకల్, జూన్ 22 : మండలంలోని పాలెం గ్రామంలో బొడ్రాయి పండుగ ద్వితీయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బొడ్రాయికి కుంకుమ, పసుపు సమర్పించి బొడ్రాయికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు బొడ్రాయికి జలాభిషేక కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అగ్నిహోమంలో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ దంపతులు, న్యాయవాది గోవిందరాజు దంపతులు, మాజీ సర్పంచ్ కవితావిజయ్ దంపతులు పాల్గొన్నారు. జలాభిషేకంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీ గంగాధర్‌రావు, మాజీ సర్పంచి అవుట రవీంద్రమ్మ నర్సయ్య, రిటైర్డ్ ఎఎస్సీ నోముల మురళి, సీఐడీ సీఐ మాచర్ల దశరథ, మాజీ ఎంపీటీసీ నాగిళ్ల వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- ఎంపీడీఓ

అంతంపేటలో విచారణ చేస్తున్న ఎంపీడీఓ మునయ్య

మర్రిగూడ, జూన్ 22 : గ్రామపంచాయతీ భూమిలో అక్రమ నిర్మాణాలను చేపడితే చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ జీసీ మునయ్య హెచ్చరించారు. మండలంలోని అంతంపేట గ్రామంలో రైతువేదిక సమీపంలో కొందరు ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఎస్ఐ రంగారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారందరికీ గ్రామపంచాయతీ నుంచి నోటీసులు జారీ చేశామన్నారు. సోమవారం నాటికి అక్రమ నిర్మాణాలు తొలగించాలని సూచించారు.

చిట్యాలలో ఫ్లై ఓవర్

- నేడు శంకుస్థాపన చేయనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- విలేకరుల సమావేశంలో వేముల వీరేశం

చిట్యాల: విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, జూన్ 22: చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భూమి పూజ చేయనున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా ప్రమాదాలతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులకు ముఖ్యంగా పట్టణ ప్రజలకు ఇది శుభవార్త అని తెలిపారు. బస్టాండ్ వద్ద నుంచి ప్రారంభమై ఎస్‌బీఐ సమీపం వరకు ఫ్లై ఓవర్ నిర్మించనున్నట్లు, భువనగిరి రోడ్ వద్ద క్రా సింగ్ వద్ద వై జంక్షన్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఆయన మంత్రి వెంకట్‌రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడే కేంద్రంపై ఒత్తిడి తెచ్చారని కాని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, మంత్రి అయ్యాక మరింత ఒత్తిడి పెంచి ఫ్లై ఓవర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని ఎమ్మెల్యే వివరించారు. భువనగిరి రోడ్డును నాలుగు లైన్లు విస్తరించడానికి నిధు లు మంజూరు చేయిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కాగా జిల్లా పరిషత్ సమావేశంలో కూడా నియోజకవర్గంలో లో ఓల్టేజి సమస్యను పరిష్కరించడానికి ట్రాన్స్‌ఫార్మార్లు మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి , కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, నాయకులు కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మినర్సింహా, జడల చిన మల్లయ్య, మేడిశెట్టి ఉమాశంకర్, వనమా వెంకటేశ్వర్లు, జిట్ట చంద్రకాంత్, ఏర్పుల పరమేశ్, కొసనం అశోక్, ముబిన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే మానసిక ధైర్యం

నకిరేకల్ : ప్రభుత్వ పాఠశాలలోనే మానసిక ధైర్యం అలవడుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తిప్పర్తి రోడ్డులో గల పాఠశాల నుంచి ఇందిరాగాంధీ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఆర్థిక భారం తగ్గించుకునేలా ప్రతి తల్లిదండ్రులు ఆలోచించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీగంగాధర్‌రావు, ఎంఈఓ మేక నాగయ్య, కౌన్సిలర్లు గాజుల సుకన్య, గడ్డం స్వామి, చౌగోని శ్రీనివాస్, పన్నాల శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యుడు చామల శ్రీనివాస్, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీట్‌కు కేరాఫ్ జాస్రిత అకాడమీ

- 2021లో ఐదుగురితో సంస్థ ప్రారంభం
- మూడేండ్లుగా 100మందికి శిక్షణ.. 52 మంది విద్యార్థులకు మెడిసిన్ సీట్లు
- బాలికలకు ప్రత్యేక హాస్టల్

రామగిరి, జూన్ 22: ఇంటర్మీడియట్ తర్వాత మెడిసిన్(ఎంబీబీఎస్)లో సీటు సాధించాలంటే జాతీయ స్థాయి పరీక్ష నీట్‌లో ఉత్తమ ప్రతిభ చూపాల్సిందే. ఇందుకు విద్యార్థులు ఎంతో కఠోర శ్రమ పడాల్సి ఉంటుంది. అయితే నీట్‌లో ఉత్తమ శిక్షణ కోసం హైదరాబాద్, విజయవాడ వంటి మహా నగరాలకు వెళ్లి కోచింగ్ కోసం లక్షల్లో ఖర్చు చేయాల్సి పరిస్థితి ఉండేది. కానీ కార్పొరేట్ సంస్థలను మరిపించేలా అతి తక్కువ ఫీజుతో శిక్షణ ఇచ్చేలా నల్లగొండలో 2021-22 సంవత్సరంలో ఐ దుగురు విద్యార్థులతో జాస్రిత అకాడమీని ప్రారంభించారు. 2023-24 వరకు మూడేండ్లలో దాదాపుగా 100 మంది విద్యార్థులు శిక్షణ తీసుకోగా 52 మంది నీట్‌లో ర్యాంకు సాధించి మెడిసిన్‌లో సీట్లు పొందారు.

నల్లగొండ విద్యార్థులకు వరం 'జాస్రిత'

నీట్‌కు సిద్ధమయ్యే వారికి త నల్లగొండలోనే నా ణ్యమైన కోచింగ్ అందిస్తున్న జాస్రిత అకాడమీ విద్యార్థులకు ఒక వరమని నిర్వాహకులు తెలిపారు. అపార అనుభవం గల యాజమాన్యమే అ ధ్యాపకులు, స్టడీ అవర్ లోనూ వారే సందేహాలు నివృత్తి చేయడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తున్నట్లు వారు చెప్పారు. తరగతి గదిలో కేవలం 40 మంది విద్యార్థులే ఉండటం, రెగ్యులర్‌గా పరీక్షల నిర్వహణతో సాధారణ విద్యార్థులు సైతం మంచి ర్యాంకులు సాధిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.

హైదరాబాద్ లాంటి ప్రదేశాలకు వెళ్లకుండానే శిక్షణ

నీట్‌లో లాంగ్ టర్మ్ కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా విద్యార్థుల ఎంబీబీఎస్ కలను నేరవేర్చడానికి జాస్రిత అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయం. జిల్లాలో మొదటి సారిగా నీట్‌లో లాంగ్ టర్మ్ అకాడమీ ఇదే. నా అబ్బాయి, అమ్మాయి ఇక్కడే చదివి ఉత్తమ మార్కులు సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించారు. నీట్‌లో శిక్షణ తీసుకునే విద్యార్థులకు జాస్రిత ఒక వరం

-అసిఫ్ అలీ, విద్యార్థి తండ్రి, నల్లగొండ.

తొలి ప్రయత్నంలోనే మెడిసిన్ సాధించారు

మా ఇద్దరు కుమార్తెలను ఇంటర్మీడియట్ చదివిస్తూనే నల్లగొండలోని జాస్రిత అకాడమీలో నీట్ శిక్షణకు పంపించాం. తొలి ప్రయత్నంలోనే గత సంవత్సరం నీట్‌లో 600, 529 మార్కులు సాధించి ఓయూ, గాంధీ మెడికల్ కళాశాలల్లో మెడిసిన్‌లో సీటు సాధించారు.

– కత్తుల తులసీదాస్, అరుణశ్రీ విద్యార్థినుల తల్లిదండ్రులు, నల్లగొండ.

చెరువు రక్షణ కోసం రేపటి నుంచి ఆమరణ దీక్ష

మిర్యాలగూడ, జూన్ 22: పట్టణ శివారులోని పందిర్లపల్లి చెరువును రక్షించాలని సోమవారం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు సామాజిక కార్యకర్త సరికొండ రుషికేశ్వర్‌రాజు, పందిర్లపల్లి చెరువు సొసైటీ సభ్యులు గోపనబోయిన వెంకన్న, గండెల శ్రీనివాస్, పొడిచేటి నరేందర్ తెలిపారు. కబ్జాకు గురైన పందిర్లపల్లి చెరువును శనివారం వారు పరిశీలించి మాట్లాడారు. చెరువు బోటింగ్ వద్ద సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో మూకుమ్మడిగా ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌కె.ఖాజా, అన్నపూరి శ్రీను, యూసుఫ్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు బయోమెట్రిక్ ద్వారా సరుకులు పొందాలి

చందంపేట(దేవరకొండ), జూన్ 22 : దేవరకొండ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ మండలాల రేషన్ డీలర్లు దేవరకొండలోని గోదాము కేంద్రంలో బయోమెట్రిక్ ద్వారా వేలి ముద్ర వేసి సరుకులు పొందాలని దేవరకొండ పౌర సరఫరా అధికారి హన్మంతు శ్రీనివాస్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా రేషన్ దుకాణాల వారీగా సమాచారం అందించనప్పుడు ఉదయం 8 గంటలకే గోదాముకు వచ్చి బయోమెట్రిక్ వేసి సరుకులు పొందాలని సూచించారు. ఈ విషయంలో ఆయా మండలాల రేషన్ డీలర్లు సహకరించాలని కోరారు.

పరిశ్రమల్లో స్థానికులకు అవకాశం కల్పించాలి : డీవైఎఫ్ఐ

చిట్యాల, జూన్ 22 : వెల్మినేడు పరిసర ప్రాంతాలలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డిగ్రీ, పీజీలతో పాటు పలు ఉన్నత చదువులు చదివిన అనేక మంది పరిసర గ్రామాలలో ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతుంటే పరిశ్రమలలో ఇతర ప్రాంతాలలో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు నరేశ్, నాయకులు అడపు రమేశ్, గోలి సాయికిరణ్, అరూరి పవన్, అడపు మహేశ్, గడ్డం దత్తాత్రేయ, జితేందర్, నాని పాల్గొన్నారు.

పైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి

మిర్యాలగూడ, జూన్ 22: ప్రైవేట్ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, ఎంఈఓ బాలాజీనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నామని, విద్యార్థుల అనుకూలమైన ఫీజులను మాత్రమే తీసుకుంటున్నామని అన్నారు. పలు రాజకీయ పార్టీలకు సంబంధించిన విద్యార్థి సంఘాల నాయకులు విద్యాసంస్థల యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో శ్రీరామకవచం నాగరాజు, శ్రీనివాస్‌చారి, అహ్మద్, ఓరుగంటి శ్యాంసుందర్, నర్సిరెడ్డి, మహమ్మద్ ఖాన్, సాయి శ్రీనివాస్, వరప్రసాద్, జయరాజ్, చార్లెస్, శ్రీపతి శ్రీనివాస్, అమరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రియాజ్ పాల్గొన్నారు.


ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు

మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల పోస్ట్‌లకు దరఖాస్తులు

మర్రిగూడ, జూన్ 22 : మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పీజీటీ, టీజీటీ పోస్టులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శివస్వరూపాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు ఇంగ్లిష్ మెథడ్‌లో బీఈడీ తప్పనిసరిగా ఉండాలన్నారు. పీజీటీ అభ్యర్థులకు పీజీ ఉండాలని టీజీటీ అభ్యర్థులకు పీజీ అవసరం లేదన్నారు. ఈ నెల 24న స్థానిక పాఠశాలలో డెమో నిర్వహించనున్నట్లు ఆసక్తి గల అభ్యర్థులు సర్టిఫికెట్లతో ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కట్టంగూర్, జూన్ 22 : కట్టంగూర్ సబ్ స్టేషన్ పరిధిలోని కల్మెర, ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లి, బొల్లెపల్లి, కట్టంగూర్ గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఆర్ఎన్‌జీ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు విద్యు త్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

7న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలి

నిడమనూరు, జూన్ 22 : వరంగల్ లో జూలై 7న నిర్వహించనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.7 న డ్రెస్ కోడ్ తో మాదిగలు ఆత్మగౌరవ కవాతు కు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్నమాదిగ, నాయకులు ఏర్పుల వెంకటయ్య, తరి ఏడుకొండలు మాదిగ, నాగయ్య మాదిగ, రవికుమార్ మాదిగ, వెంకట్ కుమార్ మాదిగ, వెంకన్న మాదిగ, పుల్లయ్య మాదిగ తదితరులున్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన శగంటి వెకటయ్య తండ్రి పెద్ద జంగయ్య, వయసు 54 సం. నివాసం 5-12-335, దుర్గా కాలనీ, బి.టి.యెస్, మిర్యాలగూడ రోడ్, నల్లగొండ పట్టణం & జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా నేను కొనుగోలు చేసినటువంటి ఇంటి ప్లాటు యొక్క ఒరిజినల్ దస్తావేజు నం.5545/2005, Dated:30-06-2005, SRO-Nalgonda ద్వారా సంక్రమించినవి. ఇట్టి లింకు దస్తావేజు అయిన 5100/1996 & 3210/1985 బి.టి.యెస్, నుండి ప్రకాశంబజారుకు బైక్‌పై వెలుచుండగా మార్గ మధ్యములో పోయినది ఇట్టి విషయమై నల్లగొండ మొదటి పట్టణ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు నమోదు చేసినారు సదరు ఆస్తి యొక్క వివరములు ఇంటి నం.23, సర్వే నం.353, విస్తీర్ణం.275.00 చ.గ.లు=229.93 చ.మీ.లు, గొల్లగూడ, న్యూలీ దేవలపుడు ఏరియా, నల్లగొండ పట్టణం & జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: 30.00 వెడల్పు గల ప్రపోసుడు రోడ్డు, దక్షిణం: ఇతరుల ప్లాటు, తూర్పు:20.00 వెడల్పు గల ప్రపోసుడు రోడ్డు, పడమర:ఇతరుల ప్లాట్, ఎవ్వరికైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ నల్లగొండ-508001, తెలంగాణ,
తేది:22-06-2024 సెల్: 9440422393

'24న అంగన్‌వాడీల ధర్నాను విజయవంతం చేయాలి'

మర్రిగూడ, జూన్ 22: కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 24న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి చల్లం పాండురంగారావు కోరారు. మండలకేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంగన్‌వాడీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కోరం లేక మండల సమావేశం వాయిదా

పెద్దవూర, జూన్ 22 : కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఎంపీడీఓ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నిర్వహించాల్సిన సమావేశానికి 11 మందికి 5గురు సభ్యులు హాజరు కావడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. తదుపరి సమావేశం ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని చెప్పారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకుడు

నార్కట్‌పల్లి, జూన్ 22 : పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య జరిగిన కల్యాణ తంతు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ నవీన్ మౌలిక వసతులు కల్పించారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, జూన్ 22 : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని 9వ వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య అన్నారు. డాక్టర్ రెడ్డీస్ సౌజన్యంతో శనివారం వార్డులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మన పరిసరాల్లోకి వచ్చి ఉచితంగా సేవ చేస్తున్న వారిని ప్రోత్సహించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ జగిని భిక్షంరెడ్డి, ఆగు అశోక్, తిరుపతిరెడ్డి, కొలను చెలిమ జంగయ్య, అరూరి రమేశ్ పాల్గొన్నారు.

హరితహారానికి ప్రణళికలు సిద్ధం చేసుకోవాలి : ఎంపీడీఓ

పెద్దవూర జూన్ 22 : వచ్చే నెల నుంచి చేపట్టనున్న హరితహారానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ ఉపేందర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశం మాట్లాడారు. గతంలో నాటిన మొక్కలకు సంరక్షణతో పాటు ప్రతి గ్రామంలో విరివిగా కొత్త మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా వాణి నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు .

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉపేందర్

శాలిగౌరారంలో వర్షం

శాలిగౌరారం, జూన్ 22 : శాలిగౌరారంలో శనివారం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వరుణ దేవుడి కోసం 15రోజులుగా ఎదురు చూస్తున్న రైతాంగానికి ఈ వర్షం ఊరటనిచ్చింది. పత్తి విత్తనాలు విత్తి సుమారు 20రోజులు గడుస్తున్నా నేటికి వర్షం కురువకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆకాశం ఒక్కసారిగా మేఘామృతం వర్షం కురువడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పీహెచ్‌సీకి ప్రహరీ నిర్మించాలి

చిట్యాల, జూన్ 22 : మండలంలోని వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే ప్రహరీ నిర్మించాలని వెల్మినేడు -1 ఎంపీటీసీ దేశబోయిన స్వరూపానర్సింహ అధికారులను కోరారు. పీహెచ్‌సీని ఏర్పాటు చేసేటప్పుడు గ్రామ పంచాయతీ నుంచి 2 ఎకరాల భూమిని కేటాయించగా ఎకరం 20 గుంటలకు మాత్రమే ప్రహరీ నిర్మించారని అన్నారు. ఇంకా 20 గుంటల భూమికి ప్రహరీ నిర్మించకపోవడంతో చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూముల వారు అక్రమిస్తున్నారని పేర్కొన్నారు.

నేరేడుగొమ్ము ఇన్‌చార్జి తాసీల్దార్ శ్రీనివాస్

చందంపేట(నేరేడుగొమ్ము), జూన్ 22 : నేరేడుగొమ్ము మండల ఇన్‌చార్జి తాసీల్దార్ శ్రీనివాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన అరుణమ్మ బదిలీ కావడంతో చందంపేట తాసీల్దార్‌గా పని చేస్తున్న శ్రీనివాస్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

సైదులు కుటుంబానికి నగదును అందజేస్తున్న తోటి స్నేహితులు

శాలిగౌరారం, జూన్ 22 : మండలంలోని మాధారం కలాన్ గ్రామానికి చెందిన మామిడి సైదులు ఇటీవల మృతి చెందాడు. అదే గ్రామంలోని 1996-97 సంవత్సరంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతగరతి పూర్తి చేసిన తోటి విద్యార్థులు సాయం చేయాలనే ఉద్దేశంతో వాట్సాప్ ద్వారారూ.16వేలు పోగు చేశారు. అట్టి డబ్బులను శనివారం భాధిత కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో అనంతుల సత్యనారాయణ, సయ్యద్ రహీం, బొడ్డు సైదులు, గంగాధర్ రమేశ్, కందుకూరు రాములు, రాజు, యాదయ్య, లాజర్ ఉన్నారు.

కేజీబీవీలో ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

మర్రిగూడ, జూన్ 22 : మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారి జ్యోతి తెలిపారు.శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు ఒరిజనల్ సర్టిఫికెట్లతో కేజీబీవీలో సంప్రదించాలని కోరారు.

ఆర్థిక సాయం

చిట్యాల, జూన్ 22 : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన దుబ్బ గోపాల్, జనపాల మహేశ్, ఆశీర్వాదం, మర్రి యాదయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారికి గుత్తా మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుత్తా అమిత్ రెడ్డి పంపిన రూ. 25 వేలు బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పోలగోని స్వామి, పల్లపు బుద్దుడు, జనార్దన్, జనపాల శ్రీను పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

గుర్తింపు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాల